# నాగజ్యోతికి కాంట్రాక్టులు లేవు

**ఎమ్మెల్యే సీతక్క తప్పడు ప్రచారం**

**బీఆర్ఎస్ మంగపేట మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ**

మంగపేట, నవంబర్ 5 : త్యాగాల కుటుంబం నుంచి వచ్చిన బీఆర్ఎస్ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతికి సీతక్కలా ఛత్తీస్‌గఢ్‌లో కోట్లాది రూపాయల కాంట్రాక్టులు, భూకబ్జాల ఆరోపణలు లేవని ఆ పార్టీ మండలాధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పొరుగు రాష్ట్రంలో కాంట్రాక్టులు చేసుకుంటూ ప్రజలను ప్రలోభపెట్టేందుకు ఎవరు డబ్బు సంచులతో వస్తున్నారో ప్రజలకు తెలుసన్నారు. సీఎం కేసీఆర్ ములుగును జిల్లాగా చేయడంతో పాటు మెడికల్ కాలేజీ ఇచ్చారని, ఏటూరునాగారంను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించి ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేశారని, మంగపేట బస్టాండ్‌కు రూ. 50 లక్షలు మంజూరు చేశారని, జిల్లాలోని 17 వేల గిరిజన కుటుంబాలకు పోడు పట్టాలు ఇచ్చారని, 57 గిరిజన గూడేలు, తండాలను గ్రామపంచాయతీగా మార్చారని, నియోజకవర్గంలోని 505 గ్రామాలకు మిషన్ భగీరథ ద్వారా సురక్షితమైన తాగునీరు అందిస్తున్నారని వివరించారు. రెండు సార్లు ఎమ్మెల్యే అయిన సీతక్క ములుగుకు ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. బడే నాగజ్యోతిని ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించుకోవడం, సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ సాధించడం ఖాయమని లక్ష్మీనారాయణ అన్నారు. సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, పీఏసీఎస్ డైరెక్టర్ నర్రా శ్రీధర్, రావుల రమణ, చిట్టిమల్ల సమ్మయ్య, యర్రంశెట్టి రామకృష్ణ, బుట్టో, మూగల రమేశ్, యూత్ నాయకులు మూగల రాము, లంజపెల్లి సారయ్య, చిట్యాల నరేశ్, సాధనపల్లి రవి, గాందెర్ల నర్సింహారావు, వల్లపోగుల వినోద్, నరేందర్, ఆదినారాయణ, శ్రవణ్ కుమార్, శ్రీనాథ్, గుడివాడ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ

## హోరెత్తుతున్న ప్రచారం

గోవిందరావుపేట, నవంబర్ 5 : బీఆర్ఎస్ ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతిని గెలిపించాలని నాయకులు, ప్రజాప్రతినిధులు మండల వ్యాప్తంగా ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఆదివారం చల్వాయిలో ప్రభుత్వం సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి నాగజ్యోతిని గెలిపించాలంటూ అభ్యర్థించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తుమ్మల హరిబాబు, రైతు బంధు సమితి మండల కన్వీనర్ పిన్నింటి మధుసూధన్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు పూర్ణచందర్, నాయకులు భూరెడ్డి, మధు, రేండ్ల శ్రీనివాస్, సంజీవ, గట్టయ్య, ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.


చల్వాయిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## బండారుపల్లిలో ఫ్లాగ్‌మార్చ్

ములుగు రూరల్, నవంబర్ 5 : మండలంలోని బండారుపల్లిలో ఎస్సై వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. గ్రామంలోని వీధుల్లో సివిల్, సీఆర్పీఎఫ్ బలగాలతో ఎన్నికలపై అవగాహన కల్పించేందుకు ఫ్లాగ్ మార్చ్ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా ఓటు వేయాలన్నారు. ప్రజలకు పూర్తి భద్రత కల్పించడం పోలీసుల విధి అని తెలిపారు. ఓటు హక్కు వినియోగించుకునే క్రమంలో ఎవరైనా ఇబ్బందులు కలిగించినట్లయితే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై సూచించారు.



కవాతు నిర్వహిస్తున్న పోలీసులు


ములుగు రూరల్ : బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న పార్టీ అధ్యక్షుడు కాకులమర్రి


మంగపేట : పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న రాజు యాదవ్

# కొనసాగుతున్న వలసల పర్వం

- **బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ సర్పంచ్ రాజునాయక్**
- **మరో 500 మంది గ్రామస్తులు..**
- **ఆహ్వానించిన పోచంపల్లి, నాగజ్యోతి**
- **పలు గ్రామాల నుంచి మరికొందరు చేరిక**

ములుగు రూరల్, నవంబర్ 5 : అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బీఆర్ఎస్‌లోకి వలసల పరంపర కొనసాగుతున్నది. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలు పార్టీల కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. ఇందులో భాగంగా మండలంలోని బండారుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పోరిక రాజునాయక్ 500 మంది గ్రామస్తులతో కలిసి ఆదివారం సాయంత్రం బీఆర్ఎస్‌లో చేరారు. బండారుపల్లిలో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి, మండల అధ్యక్షుడు బాదం ప్రవీణ్ బీఆర్ఎస్‌లో చేరిన రాజునాయక్‌తో పాటు గ్రామస్తులకు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజునాయక్ మాట్లాడుతూ ములుగు ప్రాంత అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే జరుగుతుందని పార్టీలో చేరినట్లు తెలిపారు. అనంతరం పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాలను అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్‌ను ఆదరించాలన్నారు. అభ్యర్థి గెలుపు కోసం కార్యకర్తలంతా సమష్టిగా పనిచేయాలని పోచంపల్లి పిలుపునిచ్చారు. అలాగే రాయినిగూడెం, కొత్తూరు గ్రామాలకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు 100 మంది బీఆర్ఎస్‌లో చేరగా, వారికి బడే నాగజ్యోతితో పాటు జిల్లా పార్టీ అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారావు, మండల ఎన్నికల ఇన్‌చార్జి ఏరువ సతీశ్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ములుగు జిల్లా అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందని భావించి బీఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు. నాగజ్యోతి గెలుపు కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. చేరిన వారిలో తక్కళ్లపల్లి తిరుపతిరావు, గుండెబోయిన వెంకటేశ్వర్లు, బిక్కినేని రామారావు, తవిటి లక్ష్మీనారాయణ, శ్రీలత, నగేశ్, సమ్మయ్య, బాలరాజు, సారయ్య, రమేశ్, వజ్జ స్వామి తదితరులున్నారు.


రాజునాయక్‌ను ఆహ్వానిస్తున్న పోచంపల్లి, చిత్రంలో బడే నాగజ్యోతి

### రమణక్కపేటలో 30 మంది..

మంగపేట : మండలంలోని రమణక్కపేటలో గ్రామ కమిటీ అధ్యక్షుడు బట్ట సందీప్ ఆధ్వర్యంలో క్లస్టర్ ఇన్‌చార్జిలు, పీఏసీఎస్ చైర్మన్ తోట రమేశ్, వత్సవాయి శ్రీధర్ వర్మ, జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి బాడిశ నాగ రమేశ్, కొమరం రాంమూర్తి సమక్షంలో ఆదివారం 30 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరగా, వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో మంచర్ల కిరణ్, మంచర్ల తిరుపతి, మంచర్ల సూర్యం, మునిగల సాంబశివరావు, పొనగంటి రమేశ్, మునిగల విష్ణు, ఇందారపు రువిత్ కుమార్, మంగ పవన్, ఎర్రం మహేశ్, నిట్ట శ్యామ్, మొరుం నరసింహారావు తదితరులున్నారు. కార్యక్రమంలో మండల యువజన విభాగం అధ్యక్షుడు గుమ్మల వీరస్వామి, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజు యాదవ్, మండల యూత్ ఉపాధ్యక్షుడు మంచర్ల నరహరి, మంచర్ల మురళి, గుమ్మల కోటేశ్వరరావు, మంచాల నాగేందర్, బోనుగు వెంకటేశ్వర్లు, మాటూరి నాగేంద్రబాబు, లకుమల్ల వెంకటకృష్ణ, ఇల్లందుల సాంబయ్య, మేడ సాయిలు, బేగరాజు, గుండారపు రమేశ్, సముద్రపు నాగరాజు, మునిగల మహేశ్, మంచర్ల వంశీ తదితరులు పాల్గొన్నారు.

**సరిహద్దు గ్రామాల్లో రెండు రోజులు**

## మద్యం దుకాణాలు బంద్

ములుగు టౌన్, నవంబర్ 5 : తొలివిడతలో భాగంగా ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో ఈ నెల 7న శాసనసభ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఆ రాష్ట్ర సరిహద్దుకు 5 కిలోమీటర్ల పరిధిలోని జిల్లాకు చెందిన మద్యం దుకాణాలు బంద్ పాటించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తేదీ సాయంత్రం 5 గంటల నుంచి 7వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు షాపులను మూసివేసి డ్రైడేగా పాటించాలని సూచించారు. ఎవరైనా ఉల్లంఘనలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

## ప్రమాదవశాత్తు పూరిల్లు దగ్ధం

వాజేడు, నవంబర్ 5 : మండలంలోని మొరుమురుకాలనీ గ్రామంలో ఆదివారం రాత్రి ప్రమాదవశాత్తు నిప్పంటుకొని పూరిల్లు దగ్ధమైంది. గ్రామస్తుల కథనం మేరకు గ్రామానికి చెందిన సొర్లం పాపారావుకు చెందిన పూరిల్లు నిప్పంటుకొని పూర్తిగా కాలిపోయింది. ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో ఇంట్లోని వస్తువులు, సామగ్రితో పాటు రూ. 15 వేల నగదు సైతం కాలిపోయాయి. రూ. లక్ష వరకు ఆస్తి నష్టం సంభవించినట్లు బాధితులు వాపోయారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ పూసం నరేశ్‌కుమార్, బీఆర్ఎస్ నాయకుడు పాయం శంకర్‌దయాళ్ బాధితులను పరామర్శించారు. వివరాలు అడిగి తెలుసుకొని రెవెన్యూ అధికారులకు సమాచారం అందించారు.


దగ్ధమవుతున్న పూరి గుడిసె


వెంకటాపూర్ : సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు


తాడ్వాయి : మాట్లాడుతున్న రమణయ్య

# అభివృద్ధి ప్రదాత సీఎం కేసీఆర్

- **ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**
- **నాగజ్యోతి గెలుపు కోసం కృషి చేయాలి**
- **క్లస్టర్ ఇన్‌చార్జిలతో బీఆర్ఎస్ నాయకులు**

వెంకటాపూర్, నవంబర్ 5 : తెలంగాణ అభివృద్ధి ప్రదాత సీఎం కేసీఆర్ అని, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని నాయకులు సూచించారు. మండలంలోని నర్సాపూర్, సింగరగుంటపల్లి, ఇంచెంచెరువు పల్లి గ్రామాల్లో నర్సాపూర్ క్లస్టర్ ఎన్నికల ఇన్‌చార్జి ఆకిరెడ్డి వెంకట రామ్మోహన్‌రావు, రామంజాపూర్‌లో కూరెళ్ల రామాచారి, ఎంపీపీ బుర్ర రజితాసమ్మయ్య ఆయా గ్రామ కమిటీల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, 100 ఓట్లు, బూత్ ఇన్‌చార్జిలతో సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గడపకూ వెళ్లి మ్యానిఫెస్టోను, పథకాలను వివరించి కారు గుర్తుకే ఓటు వేయించాలన్నారు. సమావేశాల్లో గ్రామ కమిటీల అధ్యక్షులు పాడి రాజిరెడ్డి, మురళి, సీనియర్ నాయకులు మందల శ్రీనివాస్‌రెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, నర్సయ్య, రామన్న, మధు, కృష్ణమూర్తి, అశోక్, సంజీవ్, అరుణ్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

### పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

తాడ్వాయి : బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రస్తుతం అమలు చేస్తున్న, మ్యానిఫెస్టోలో ప్రకటించిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఓట్లడగాలని ఏటూరునాగారం ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు బంగారి సాంబయ్య సూచించారు. మండల కేంద్రంలో ఆదివారం వంద ఓట్ల ఇన్‌చార్జిలతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లాలని, పథకాలను ప్రజలకు అర్థం అయ్యేలా వివరించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరాలన్నారు. కాగా, మండలంలోని లింగాల పంచాయతీ పరిధిలోని క్రిస్టియన్లు సర్పంచ్ ఊకె మోహన్‌రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు నాగజ్యోతికి ఓటు వేసి గెలిపించుకుంటామని ప్రార్థన నిర్వహించారు. కార్యక్రమాల్లో నాయకులు మనోజ్‌రెడ్డి, వంశీ, నిఖిల్, శ్రీనివాస్, నాగరాజు, లక్ష్మయ్య, శ్రవణ్, పాయం నర్సింగరావు, కృష్ణ, నాగేశ్వర్‌రావు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.